# Official Spokesperson's response to media queries regarding the comments made by OIC-IPHRC on the judgement of NIA Court regarding Yasin Malik

May 27, 2022

# యాసిన్ మాలిక్‌కు సంబంధించి ఎన్ఐఏ కోర్టు తీర్పుపై ఓఐసీ-ఐపీహెచ్ఆర్సీ చేసిన వ్యాఖ్యల విషయంలో మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

మే 27, 2022

**యాసిన్ మాలిక్‌కు సంబంధించి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) కోర్టు తీర్పుపై ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ – ఇండిపెండెంట్ పర్మినెంట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఓఐసీ-ఐపీహెచ్ఆర్సీ) చేసిన వ్యాఖ్యల విషయంలో మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

"యాసిన్ మాలిక్ కేసులో తీర్పునకు సంబంధించి భారత్‌ను విమర్శిస్తూ ఐఓసీ-ఐపీహెచ్ఆర్సీ నేడు చేసిన వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కావని భారత్ గుర్తించింది. ఈ వ్యాఖ్యల ద్వారా, ఓఐసీ-ఐపీహెచ్ఆర్సీ యాసిన్ మాలిక్ ఉగ్రవాద కార్యకలాపాలకు పరోక్షంగా మద్దతిచ్చింది, వీటిని డాక్యుమెంట్ చేసి, కోర్టులో సమర్పించడం జరిగింది. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించకూడదని ప్రపంచమంతా కోరుతోంది అలాగే దాన్ని ఏ విధంగానూ సమర్థించవద్దని మేము ఓఐసీని అభ్యర్థిస్తున్నాము".

**న్యూఢిల్లీ**

**మే 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.